


# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

మంగళవారం 17, సెప్టెంబరు 2024





# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

మనం న్యూస్ ప్రతినిధి, చిత్తూరు, సెప్టెంబర్ -16: జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. కొత్తగా ఎన్నికైన చిత్తూరు జిల్లా శాఖ ఏపీడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు, అలాగే చిత్తూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ కార్యవర్గ సభ్యులు సోమవారం చిత్తూరు ఎంపి కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును మర్యాద పూర్వకంగా కలిసి, దుశ్యాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన.., ప్రెస్ క్లబ్ అందిస్తున్న సేవలను, అందులో సదుపాయాలు, ఆర్థిక వనరులకు సంబంధించిన అంశాలపై పాత్రికేయులతో సుదీర్ఘంగా చర్చించారు. సమాజసేవ కోసం జర్నలిస్టులు నిస్వార్థంగా పనిచేయడం అభినందనీయమన్నారు. ఈ క్రమంలో పాత్రికేయులు ఇంటి పట్టాలు, హెల్త్ కార్డులు, రైల్వే పాసుల మంజూరుకు.. సంబంధించిన పలు సమస్యలను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దృష్టికి తీసుకెళ్లగా... ఆయన ఇందుకు సానుకూలంగా స్పందించారు. ప్రతి అంశాన్ని శాస్త్రీయ కోణంలో ఆలోచించి, పరిష్కార మార్గాన్ని చూపుతానని ప్రసాదరావు చిత్తూరు పాత్రికేయులకు హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి, చిత్తూరు ఎంపీ స్పందించిన తీరు పై పాత్రికేయ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీని కలిసిన వారిలో ఏపీడబ్ల్యూజే చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు లోకనాథం, కార్యదర్శి మురళి, కార్యనిర్వాహక కార్యదర్శి అశోక్, చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్, కార్యదర్శి కాళేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శివ, పవన్ , ఇతర కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.





## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కు పలువురు ప్రముఖులు

కాణిపాకం సెప్టెంబర్ 16 మనం న్యూస్. శ్రీ స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రివర్యులు, కైకలూరు శాసనసభ్యులు శ్రీ కామినేని శ్రీనివాస్ గారు, మరియు వీరితో పాటు ఆలయ పునర్నిర్మాణ దాతలు గుత్తికొండ శ్రీనివాసరావు గారు, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ గారు, స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ గారు, మరియు దేవస్థానం ఈ.వో గురుప్రసాద్ గారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్లు మణి నాయుడు, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ దుర్గారామకృష్ణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనధికార వ్యాపారస్తులపై కొరడా జులిపించిన టీటీడీ రెవెన్యూ, విజిలెన్స్ విభాగం

తిరుమల,సెప్టెంబర్ 16,మనం న్యూస్: తిరుమలలో పలు ప్రాంతాలలో అనధికారికంగా వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారస్తులపై టీటీడీ రెవెన్యూ మరియు విజిలెన్స్ విభాగం కొరడా జులిపించింది. తిరుమలలోని షాపింగ్ కాంప్లెక్స్ ఏరియా, డి.ఎం.బి రోడ్డు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కు వెళ్ళు మార్గము, పాత అన్నదాన వసతి సముదాయ ప్రాంతాలలో అనధికారికంగా వ్యాపారం నిర్వహిస్తున్నారని రెవెన్యూ మరియు విజిలెన్స్ విభాగం అధికారులకు ఫిర్యాదులు అందాయి. అందిన ఫిర్యాదుల మేరకు తిరుమల పంచాయితీ రెవెన్యూ విభాగం అధికారి భాస్కర నారాయణ చౌదరి మరియు విజిలెన్స్ విభాగంలో మూడవ సెక్టార్ కు చెందిన ఏవీఎస్ఓ గిరిధర్ అధికారులతో కలిసి టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా అనధికార వ్యాపారాలు చేస్తున్న వాటిని తొలగించారు. మళ్లీ ఎవరైనా టీటీడీ అనుమతి లేకుండా అనధికార వ్యాపారాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రెవిన్యూ విభాగం అధికారులు మరియు టిటిడి విజిలెన్స్ విభాగం అధికారులు పాల్గొన్నారు.






## శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి సన్నిధిలో శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్

కాణిపాకం సెప్టెంబర్ 16 మనం న్యూస్. శ్రీ స్వామివారి దర్శించుకున్న శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ గారు, స్వామి వారిని దర్శించుకున్నారు, బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం జరిగింది, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్ గారు మరియు దేవస్థానం ఈ.వో శ్రీ గురుప్రసాద్ గారు, తదితరులు ఉన్నారు.




## రేషన్ బియ్యం సరఫరాలో అంతా గోల్ మాల్

నాయుడుపేట, సెప్టెంబర్ 16, మనంన్యూస్: పేదలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంటే అందుకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్న తీరు తిరుపతి జిల్లా నాయుడుపేట పౌర సరఫరాల శాఖలో చోటు చేసుకుంటుంది. నాయుడుపేట పౌరసరఫరాల శాఖ పరిధిలో నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి మండలాలకు చెందిన దాదాపు 102 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ఈ దుకాణాలకు నాయుడుపేట కేంద్రంగా ఉన్న పౌరసరఫరాల శాఖ నిల్వ కేంద్రం నుంచి రేషన్ బియ్యాన్ని అధికారులు సరఫరా చేస్తుంటారు. ఈ నేపథ్యంలో రేషన్ బియ్యం సరఫరా చేసే ప్రక్రియలో అధికారులు గోల్ మాల్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రేషన్ దుకాణాల డీలర్లతో పౌరసరఫరాల శాఖ అధికారులు కుమ్మక్కై నాణ్యతారహితమైన బియ్యాన్ని ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో రేషన్ దుకాణాలపై నామమాత్రపు తనిఖీలు చేపట్టి స్వాధీనం చేసుకునే రేషన్ బియ్యాన్ని గోల్ మాల్ చేసి ప్రజలకు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతి నెల ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యంలో ఇటు అధికారులు అటు డీలర్లు కుమ్మక్కై కేసుల్లో పట్టుబడ్డ నిల్వ బియ్యాన్ని రేషన్ దుకాణాలకు సరఫరా చేసి ప్రజలకు పంపిణీ చేస్తున్నారనే

4లో

# నియామకం ఒకచోట... విధి నిర్వహణ మరో చోట..!




**నేర, అంతర్గత భద్రతా విభాగాల పేరిట చక్రం తిప్పుతున్న హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు ..!**

**అక్రమ సంపాదనే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్న వైనం..!**

**సామాన్యుల సమస్యల పరిష్కారంలో విఫలం..!**

**ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రక్షాళన చేపట్టాలని ప్రజలు వేడుకోలు.**

గూడూరు, సెప్టెంబర్ 16, మనంన్యూస్: ప్రభుత్వ నియామకం ఒక ఠాణాలో... విధులు నిర్వహించేది మాత్రం మరో ఠాణాలో..! ఆ ఠాణాల్లో కూడా నేర, అంతర్గత భద్రతా విభాగాల్లో మాత్రమే విధులు నిర్వహిస్తూ... అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తూ... సామాన్యుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతూ... ఉన్నతాధికారులను మభ్యపెడుతూ... పబ్బం గడుపుతూ విధులు నిర్వహిస్తున్న కొంతమంది హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హెూంగార్డులు వింత వైనం తిరుపతి జిల్లా గూడూరు, నాయుడుపేట ఉప మండలాల పోలీస్ అధికారుల కార్యాలయాల పరిధిలో చోటు చేసుకుంటుందనే చర్చ జోరుగా జరుగుతుంది. గూడూరు, నాయుడుపేట ఉప మండలాల పోలీస్ అధికారుల కార్యాలయాల పరిధిలో దాదాపు 16 మండలాలు ఉన్నట్లు సమాచారం. ఈ మండలాల ఠాణాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో మరో అదనపు ఠాణాలు ఉన్నాయి. ఈ ఠాణాల్లో నేర, అంతర్గత భద్రత విభాగాలు పేరిట విధులు నిర్వహిస్తున్న కొంతమంది హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు ఏళ్ల తరబడి ఆయా ఠాణాల పరిధిలోనే విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఠాణాల్లో అక్రమ సంపాదనకు ప్రధాన ఆదాయ వనరులు నేర, అంతర్గత భద్రత విభాగాల్లోనే ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఈ విభాగాల్లో పనిచేసేందుకు హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు పోటీ పడతున్నట్లు సమాచారం. ఈ విభాగాల్లో పని చేసేందుకు ప్రభుత్వ పెద్దలకు లక్షల రూపాయలు ముట్టజెప్పి ఉన్నతాధికారులకు సిఫారసులు చేయించి ఆయా ఠాణాల పరిధిలో నియామకం చేయించుకుంటారనే విమర్శలు ఉన్నాయి. ప్రధానంగా గూడూరు, నాయుడుపేట ఉప మండలాల పోలీస్ అధికారుల కార్యాలయాల పరిధిలో గూడూరు 1వ పట్టణం, 2వ పట్టణం, గ్రామీణ, చిల్లకూరు, ఓజిలి, నాయుడుపేట, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ, పెళ్ళకూరు తదితర మండలాల ఠాణాలు జాతీయ రహదారులకు సమీపములో ఉన్న నేపథ్యంలో ఈ ఠాణాల్లో నేర, అంతర్గత భద్రతా విభాగాలలో విధులు నిర్వహించే హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హెూంగార్డులు బదిలీల రేటు భారీ గిరాకీగా ఉంటుందనే విమర్శలు ఉన్నాయి. జాతీయ రహదారికి సమీపంలో ఉన్న ఠాణాల్లో నేర, అంతర్గత భద్రతా విభాగాల్లో పని చేసే హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులకు ప్రభుత్వం నుంచి వచ్చే వేతనాల కంటే అక్రమ సంపాదనలో వచ్చే ముడుపులే భారీగా ఉంటాయనే ఆరోపణలు ఉన్నాయి. అందువల్ల ఈ ఠాణాలను వదిలి పెట్టేందుకు కొంతమంది హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు ఇష్టపడరనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పోలీస్ ఉన్నతాధికారులు బదిలీ చేసినా ప్రభుత్వ పెద్దల సిఫారసులతో అధికారులు బదిలీ చేసిన ఠాణాలను వదిలిపెట్టి అటాచ్ మెంట్ పద్ధతిలో గతంలో విధులు నిర్వహిస్తున్న అదే ఠాణాలకు బదిలీ చేయించుకుని విధులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కొంతమంది హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు ప్రభుత్వ ఆదాయానికి మించి ఆస్తులును ఏర్పాటు చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆయా ఠాణాల పరిధిలోని అధికారుల పేర్లను వినియోగిస్తూ అక్రమార్కుల నుండి అక్రమ వసూళ్లతో అక్రమస్తులు కూడబెట్టుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఠాణాల పరిధిలో నమోదైన కేసుల పురోగతిని పక్కనపెట్టి ఈ విభాగాల్లో పనిచేసే హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హెూంగార్డులు అక్రమ సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారనే ఆరోపణల బలంగా ఉన్నాయి. ఒక్కో ఠాణాల పరిధిలో కొంతమంది హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు 10 నుంచి 15 సంవత్సరాల నుంచి వివిధ రకాల సిఫారసులతో అదే ఠాణాల్లో విధులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీరందరూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులతో సన్నిహిత సంబంధాలు ఉండడం వారి కార్యకలాపాలకు ప్రత్యక్ష సహకారం అందిస్తూ వారి ద్వారా లక్షల రూపాయల సంపాదిస్తూ ఉన్నతాధికారులకు చెడ్డ పేరు తీసుకువచ్చే దిశగా పనిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇసుక, గ్రావెల్ మాఫియాలు, జూదం, వ్యభిచార నిర్వాహకులు, మత్తు పదార్థాల విక్రయదారులు, ద్విచక్ర వాహనాల నేరస్తులు, వివిధ రకాల అక్రమార్కులతో

4లో




## 108 అంబులెన్స్ లో ప్రక్షాళన జరిగేనా...?

**ప్రజలకు నాణ్యమైన సేవలు అందేనా...?**

గూడూరు, సెప్టెంబర్ 16, మనం న్యూస్: ప్రజలకు 108 అంబులెన్స్ రంగంలో నాణ్యమైన సేవలను సిబ్బంది సమన్వయంతో అందించాలని ప్రభుత్వాలు సూచిస్తున్నా ఆ సూచనలను తుంగలోతొక్కి నాయకత్వం పేరిట కొంతమంది వ్యక్తులు తూట్లు పొడుస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. రాష్ట్రంలో దాదాపు 720 అంబులెన్స్ వాహనాలు ఉన్నట్లు సమాచారం. ఈ వాహనాల్లో దాదాపు 3600 మంది వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. అయితే వీరిలో కొంతమంది సిబ్బంది సంక్షేమం పేరిట స్వలాభాలకు పాల్పడుతూ సిబ్బందిని వేధిస్తూ సంస్థలకు ప్రత్యక్ష సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో ప్రభుత్వాలు 108 అంబులెన్స్ విభాగంలో పనిచేసే వారిని అవుట్ సోర్సింగ్ విధానంలో నియామక ప్రక్రియ చేపట్టాలనే ఆలోచనలతో ఉన్నప్పుడు కొంతమంది వ్యక్తులు నాయకత్వం పేరిట ఆలోచనలను తప్పుదోవ పట్టించారనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం ఈ విధానంలో

4లో

# నిర్లక్ష్యపు నీడలో కావలి మున్సిపాలిటీ మంచినీటి వ్యవస్థ

**నిత్యం మరమ్మతులకు గురవుతున్న వైనం**

**సమ్మర్ స్టోరేజ్ ఇంజనీరింగ్ వ్యవస్థ పై నిర్లక్ష్య వైఖరి**

**పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టాలంటున్న పుర ప్రజలు**





కావలి, మనం న్యూస్: కావలి పుర ప్రజల దాహార్తిని తీరుస్తున్న సమ్మర్ స్టోరేజ్ పనితీరు, వ్యవస్థపై అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని పుర ప్రజలు విమర్శిస్తున్నారు. కావలి పుర ప్రజలకు తాగునీరు అందించుటలో ప్రధాన భూమిక పోషిస్తున్న సమ్మర్ స్టోరేజ్ వ్యవస్థ సక్రమంగా సాగకపోగా నిత్యం మరమ్మతులకు గురవుతూ పుర ప్రజల దాహార్తిని తీర్చుటలో అలసత్వం కనిపిస్తుందని పుర ప్రజలు విమర్శిస్తున్నారు. కావలి సమ్మర్ స్టోరేజ్ వద్ద ఇంజనీరింగ్ వ్యవస్థలో ఉన్నటువంటి లోపాలు సరిచేయుటలో అధికారుల నిర్లక్ష్యంగా ఉన్నారనే విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రజలకు నీటిని వదిలే తీరు తెన్నులను పరిశీలిస్తే నాలుగు రోజులకోసారి పైపులైన్లు పగిలిపోయాయి అని లేదా మోటర్లు చెడిపోయాయని ఇలా రకరకాల కారణాలతో ప్రజలకు సవ్యంగా నీరు అందించలేక పోవడం పరిపాటిగా మారిందని వాపోతున్నారు. ఇలాంటి అవకాశాలను అదునుగా తీసుకొని తద్వారా ట్రాక్టర్లు పెట్టి నీరు సరఫరా చేసే వ్యవస్థకు ఆజ్యం పోస్తూ అధికారులు కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శించడం పరిపాటిగా మారిందనే విమర్శలు గుప్పిస్తున్నాయి. ఒక్కోసారి వారం పది రోజులు కూడా నీరు వదలని సందర్భాలు లేకపోలేదని, కొన్ని సార్లు నీరు వదిలినప్పటికి సక్రమంగా రెండు బిందెలు నీరు కూడా రాని పరిస్థితులు లేకపోలేదు అనే విమర్శలు ప్రజల నుండి వస్తున్నాయి. ఇందులో భాగంగానే సోమవారం పైపు లైన్లు లీక్ అవుతున్నాయని, నీరు వదలక పోవడంతో కావలి పాతవూరు 5వ వార్డు లోని ప్రజలకు హైమావతమ్మ బావి నీరు కూడా నిలిచిపోవడంతో ఎస్.ఎస్ ట్యాంక్ మరమ్మతులకు గురికావడంతో మున్సిపాలిటీ వాటర్ ట్యాంక్ సరిగా సప్లై చేయ లేక పోవడం వల్ల ఇక్కడి ప్రజలు తీవ్ర నీళ్ళ సమస్యను ఎదురుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణా రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. వార్డు ఇన్చార్జికి నీళ్ళ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించగా స్థానిక వార్డు ఇన్చార్జి చిలకపాటి శ్రీనివాసులు తన సొంత నిధులతో నీళ్ళ ట్యాంకర్లను ఏర్పాటు చేసి వార్డు ప్రజలకు నీళ్ళు సప్లై చేయడం జరిగింది. కావలి ఎమ్మెల్యే కావలి ని ప్రక్షాళన చేసే క్రమంలో భాగంగా మంచినీటి వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ వహించి సవ్యంగా నీరు నిత్యం అందేలా చూడాలని పుర ప్రజలు కోరుతున్నారు.

4లో

# ఆదివరాహ క్షేత్రం తిరుమల క్షేత్రం



తిరుమల,16సెప్టెంబర్,మనం న్యూస్: కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి పరమపవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రంలో వెలసి భక్తులను రక్షిస్తున్నాడు.

శ్రీ వేంకటేశ్వరుడు ఈ క్షేత్రంలో ఉండటానికి పూర్వమే శ్రీమన్నారాయణుడు శ్వేతవరాహరూపంతో అవతరించాడు. హిరణ్యాక్షుణ్ణి శ్రీమహావిష్ణువు వరాహావతారంలో సంహరించిన తర్వాత సాధుసంరక్షణ చేయడానికి భూలోకంలోనే ఉండటానికి అంగీకరించి వేంకటాచలం మీద తన నివాసం ఏర్పరచుకున్నాడు. అప్పటినుండి "ఆదివరాహక్షేత్రంగా" తిరుమల పిలువబడు చున్నది. అందువల్ల మొట్టమొదటి నైవేద్యం వరాహస్వామికి నివేదన చేస్తారు. సాధారణంగా ఈ క్షేత్రంలో మొదట వరాహస్వామిని దర్శించిన తరువాతే భక్తులు శ్రీ వెంకటేశ్వరుని దర్శనం చేసుకుంటారు.

వరాహపుష్కరిణి (స్వామి పుష్కరిణి) : వేంకటాచలంలోని పుష్కరిణి మానవనిర్మితం కాదు, స్వయంవ్యక్తం. స్వామి పుష్కరిణి అనే ప్రసిద్ధి ఈ ఒక్క పుష్కరిణికే దక్కింది. దీని అసలు పేరు వరాహపుష్కరిణి. ఈ పుష్కరిణి గురించి వరాహ–మార్కండేయ వామన– స్కాంద – బ్రహ్మ – భవిష్యోత్తర పురాణాలు అభివర్ణిస్తున్నాయి. వేంకటాచలంలో గల మూడుకోట్ల తీర్థాలకు స్వామి పుష్కరిణి అవతారస్థానమని ప్రసిద్ధి. దివ్య తేజోపేతం, సుగంధభరితమైన ఈ పుష్కరిణి సర్వతీర్థాలకు ఉత్పత్తి స్థానమని, శ్రీనివాసుడు వేంకటాద్రిపై అవతరించకముందే ఆవిర్భవించిందని వరాహపురాణం ప్రతిపాదిస్తున్నది. వరాహస్వామి నివాసం స్వామిపుష్కరిణీ తటాన ఉండడంవల్ల, ఆయన ఆజ్ఞచే గరుడుడు దీన్ని వైకుంఠం నుండి తీసుకొనిరావడం చేత దీనికి "వరాహపుష్కరిణి" అనే పేరు సంక్రమించింది. ఈ పవిత్ర స్వామిపుష్కరిణిలో "తొమ్మిది తీర్థాలు"న్నాయి. కుబేరతీర్థం, గాలవతీర్థం, మార్కండేయతీర్థం, అగ్నితీర్థం – యమతీర్థం, వశిష్ఠతీర్థం, వరుణతీర్థం, వాయుతీర్థం, సరస్వతీతీర్థం ప్రధానమైనవి.ఒకేరోజున ఈ తొమ్మిది తీర్థాల్లో స్నానంచేసి స్వామిపుష్కరిణీ తీరంలో ఉన్న స్వామి వారిని దర్శిస్తే వారికి మోక్షం ప్రాప్తిస్తుంది అనేది భక్తుల నమ్మకం.

# ఏ.పీ.ఎం.పి.ఏ. తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులుగా కోలా లక్ష్మీపతి

తిరుపతి,జులై 30: ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ.పీ.ఎం.పి. ఏ.) తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులుగా కోలా లక్ష్మీపతి ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ప్రకటించారు. సోమవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వీర్ల శ్రీరామ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ పనిచేస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులు వృత్తి పరంగానే కాక గత ప్రభుత్వాల హయాంలో జర్నలిస్టులకు ఉన్న సంక్షేమ పథకాలు కూడా కోల్పోయి ఇబ్బంది పడ్డారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే జర్నలిస్టు సంక్షేమంపై రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి, నూతన సమాచార కమిషనర్ కు వినతిపత్రాలు సమర్పించామన్నారు. అందులో భాగంగా జర్నలిస్టుల హెల్త్ కార్డుల పునరుద్ధరణ జరిగిందని అందుకు సమాచార, ఆరోగ్య శాఖ మంత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ పరంగా గత ప్రభుత్వం విధించిన నిబంధనలను సరళీకరించాలని, వర్కింగ్ జర్నలిస్టు అందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేయాలని,జర్నలిస్టు హెల్త్ కార్డుల పరిమితి 5 లక్షలకు పెంచాలని, తక్షణమే జర్నలిస్టుల 10 లక్షల భీమా సౌకర్యాన్ని 20 లక్షలకు పెంచి పునరుద్ధరించాలని ఆయన డిమాండు చేశారు. జర్నలిస్ట్ పిల్లలకు విద్యాసంస్థల్లో ఫీజ్ రాయితీ జీవోను రాష్ట్ర ప్రభుత్వమే విడుదల చేయాలన్నారు. కరోనా లో చనిపోయిన పాత్రికేయ మిత్రుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేషియా తక్షణం అందజేయాలని కోరారు.



ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిస్వార్థంగా సేవలను అందిస్తూ చనిపోయిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు, 20. సంవత్సరాలు జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తున్న జర్నలిస్టులందరికీ పలు రాష్ట్రాలలో అమల్లో ఉన్న విధంగా నెలకి రూ.10,000 గౌరవ పెన్షన్ స్కీమును జర్నలిస్టులకు అమలు చేయాలని, జర్నలిస్టులకు ఇంటి స్థలం,ఇళ్ల నిర్మాణంకు ప్రభుత్వం సానుకూలంగా జీవో ఇవ్వాలని ఆయన కోరారు. ఏపీ.ఎం.పి. ఏ. తిరుపతి, చిత్తూరు జిల్లాల అధ్యక్షులు గా నియమితులైన కోలా లక్ష్మీపతి నేతృత్వంలో సీనియర్ జర్నలిస్టులు సి.బి. మోహన్ రావు, జి గాంధీ, కాటా కృష్ణ, ఏర్పేడు హరిబాబు, తులసి రామ్ చిత్తూరు, వంశీకృష్ణ రేణిగుంట, కోయల శ్రీనివాసులు తిరుమల, కుమార్ రాయల్ తిరుమల, ముద్దా బాలు యాదవ్, మణి తదితరులు ఉమ్మడి జిల్లాలలో సభ్యత్వం పూర్తి చేసుకుని ఏపీ.ఎంపి. ఏ.రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు.

# పునర్విభజన జరిగితే పుంగనూరు నుంచి పోటీ చేస్తా..

**ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి**



పుంగనూరు సెప్టెంబర్ 16 మనం న్యూస్: నియోజకవర్గాల పునర్విభజన జరిగితే పుంగనూరు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భం గా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లకు ఒక్కసారి వచ్చే ఎన్నికల్లో రాజకీయాలు చేయాలి కానీ అభివృద్ధి లో రాజకీయం పనికిరాదన్నారు చుట్టుపక్కల ఉన్న కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల్లో ఎన్నికల అప్పుడు మాత్రమే రాజకీ యాలు చేసి తర్వాత అన్ని పార్టీలు కలిసి రాష్ట్రాలను అభివృద్ధి పథంలో నడుపుతున్నారని ఉదహరించారు పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం వైసిపి ప్రభుత్వం హయాంలో కృషి చేశామన్నారు టయోటా కంపెనీ వారి పెప్పర్ మోషన్ ఫ్యాక్టరీని స్థాపించేందుకు ఇప్పటికే స్థల సేకరణ జరిగిందని స్థానిక నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అడిగి పరిశ్రమ ప్రారంభమయ్యేలా చూడాలని అన్నారు అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం మారుమూల గ్రామా నికి మంచి నీటి వసతి కల్పించాలని చూస్తోందని గ్రామాల్లో మంచి నీటి కొరత లేకుండా చూడాలని తెలిపారు రాజకీ యాలకు నియోజకవర్గకి ముడి పెట్టకూడదని ఆయన కోరారు వర్షా బావ పరిస్థితుల మూలంగా నియోజకవర్గంలో మంచినీటి సమస్య తీవ్రతరం కానున్న దన్నారు కేంద్ర ప్రభుత్వం 50% వాటాకు వాటర్ గ్రిడ్ పథకం ప్రవేశపెట్టి ఉందని ఈ పథకాన్ని నియోజ కవర్గంలో ప్రారంభించి పూర్తి చేయాలన్నారు గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపనలు చేసిన పలు పరిశ్రమలు త్వరలో రానున్నాయని కాళహస్తి పైప్స్ పరిశ్రమ నెలకొల్ప నున్నారు గత వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి కంటే అధికంగా తెలుగుదేశం ప్రభుత్వం లో జరిగితే పేరుపేరునా ప్రెస్ మీట్ పెట్టి పొగుడుతానని ఆయన అన్నారు అభివృద్ధిలో పోటీపడి పనిచేయాలని ఆయన తెలుగుదేశం పార్టీ నాయ కులకు సూ చించారు మాజీ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి తాను పుంగనూర్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా మన్నారు పుంగనూరు నియోజకవర్గ తన తల్లి సమాన మని నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు జనా భా లెక్కల తర్వాతనే నియోజకవర్గాల పునర్విభజన ఉం టుందని అలాంటి పరిస్థితులు కేంద్ర ప్రభుత్వంలో ప్రస్తుతం లేదన్నారు మహిళా బిల్లు తీసుకొచ్చారని తద్వారా ఆలస్యమయ్యే పరిస్థితులు ఉన్నా యన్నారు పుంగనూరు నియోజకవర్గ వర్గం రెండుగా చీలితే తాను సైతం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాన న్నారు ఏ ఒక్క మండలాన్ని అభివృద్ధి చేయకు ండా వదలమని ప్రజలు కార్యకర్తలకు నిత్యం అండగా ఉంటామని ఆయన అన్నారు.

# 100వబ్రాంచ్ చిత్ర కాఫీ బార్ ప్రారంభోత్సం



ఈరోజు తిరుపతి నగరం నందు ఎయిర్ బైపాస్ రోడ్ లో పాస్పోర్ట్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా 100వబ్రాంచ్ చిత్ర కాఫీ బార్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ గొల్ల నరసింహ యాదవ్ గారిని కాఫీ బార్ యాజమాన్యం వారు పూర్ణకుంభంతో స్వాగతిచ్చి తొలుతగా రిబ్బన్ కట్ చేసి కాఫీ బార్ ని ప్రారంభించవలసిందిగా కోరారు ప్రారంభించిన తదనంతరం మీడియాతో మాట్లాడుతూ చిత్ర కాఫీ బార్ యాజమాన్యం 99 బ్రాంచ్ లు పూర్తిచేసుకుని 100 వ బ్రాంచ్ ప్రారంభించుకోవడం శుభ పరిణామంగా కొనియాడుతూ వారి వ్యాపార సంస్థలు దిన దిన భివృద్ధి చెందుతూ మరెన్నో బ్రాంచ్లను ప్రారంభించి ప్రజల మన్ననలను పొందాలని తిరుపతి పుణ్యక్షేత్రంలోని ఆ దేవదేవుని ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని కొత్తగా ప్రారంభించిన కాఫీ బార్ నందు సుచి శు భ్రత నాణ్యతతో కూడిన టీ కాఫీ వగైరాలను తిరుపతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి గుమ్మడిపూడి దశరథ ఆచారి గారు తిరుపతి పార్లమెంటు కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహరా చారి తిరుపతి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తిరుమ లా చారి అశోకా చారి నాగేశ్వర చారి ప్రసాదాచారి కుప్పలిం గమాచారి రామచంద్ర చారి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు









# పి ఎస్ 4 ను ప్రశంసించిన పశ్చిమగోదావరి వాసులు

**అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నాయకులు**

తిరుపతి సెప్టెంబర్ 16 మనం న్యూస్ : మంచి రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నారని పి ఎస్ 4 హొటల్ వారిని పశ్చిమగోదావరి జిల్లా వాసులైన అఖిల గాండ్ల తేలుకుల సంక్షేమ సంఘం నాయకులు టీఎస్ 4 హొటల్ వారిని ప్రశంసించారు . సోమవారం తిరుపతి కపిల తీర్థం మార్గంలోని బిఎస్ 4 హొటల్ లో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ జె.ఏ.సి.సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సాకం ప్రభాకర్ , తిరుపతి జిల్లా కార్యదర్శి బండారు శ్రీనివాసరావు ను వి. జగన్నాథం ను కలిసిన తూర్పుగోదావరి జిల్లా సభ్యులు కాకినాడ జిల్లా సభ్యులు పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు మరియు రాజమహేంద్రవరం సిటీ కమిటీ సభ్యులు ,నరవ అనంతం చిప్పాడ మోహన్ రావు , గొట్టిపల్లి శ్రీనివాసరావు , కెల్ల ఉమామహేశ్వరరావు కెల్లా వెంకట ప్రసాద్ , ముద్దుర్తి నాగేశ్వరరావు , అంబటి ప్రేమ్ కుమార్ , గొట్టిపల్లి బుచ్చిరాజు , ముద్దుర్తి శ్రీనివాసరావు , కెల్ల శ్రీనివాసరావు , పేరూరి బాబురావు , సింగవరపు నాని , జామి వీరబాబు .

అలాగే శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనం చేయించి కండువాలతో సత్కరించారు .

## మునిసిపాలిటీకి సంబంధించిపేదింటి విద్యా కుసుమం అశ్విన్



కుప్పం సెప్టెంబర్ 16 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ కి సంబంధించి వడ్డిపల్లిలో పేదింట విద్యా కుసుమం వెలిసింది. వడ్డిపల్లిలో పాల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఇంద్రన్, ఆశ ల కుమారుడు అశ్విన్ వైద్య విద్య ప్రవేశ పరీక్షలో 529 మార్కులు సాధించి పిఈఎస్ వైద్య కళాశాలలో ఉచిత ప్రవేశాన్ని సాధించారు. విషయం తెలుసుకున్న స్థానికులు అశ్విన్ ను మట్టిలో పుట్టిన మాణిక్యం అని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. భవిష్యత్తును ఆలోచించి వర్తమానంలో పని చేసే నాయకునిగా పేరొందిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గంలో అభివృద్ధే ధ్యేయంగా గత 40 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. కుప్పంను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలని, ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి పరచాలని ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టారు. ఇందులో భాగంగానే పలు విద్యా సంస్థలను ప్రారంభించడంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధికి పలు రకాల పథకాలను ప్రవేశపెట్టారు. అలాంటి పాడి పరిశ్రమలు నమ్ముకుని జీవిస్తున్న రైతు కుటుంబానికి చెందిన విద్యార్థి స్థానికంగా ఉన్న పీఈఎస్ వైద్య కళాశాల నందు ప్రవేశం పొందడం పై స్థానిక ప్రజలతో పాటు పలువురు విద్యావేత్తలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పీ .వీ కండ్రిగ మంచినీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కోటమ్మ



బుచ్చినాయుడు కండ్రిగ మనం న్యూస్: సెప్టెంబర్ 16 ప్రజా జీవన విధానంలో మంచినీటి అవసరం ఎంతో ప్రధానమైనదని, వారం రోజులుగా మంచినీటి సమస్యతో బాధపడుతున్న పీవీ కండ్రిగ ప్రజల మంచినీటి సమస్య గుర్తించి మరమ్మత్తుల పనులు చేపట్టి పరిష్కరించడం జరిగిందని సర్పంచ్ యనమల కోటమ్మ, ప్రసాద్ పాల్ తెలిపారు ఈ సందర్భంగా సత్యవేడు నియోజవర్గ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కో– కన్వీనర్ యనమల ప్రసాద్ పాల్ మాట్లాడుతూ వారు రోజుల క్రితం పి వీ కండ్రిగ గ్రామానికి తాగునీటి సరఫరా అందించే మోటర్ కాలిపోయి మనమత్తులకు గురవడం జరిగింది. దీంతో గ్రామంలో మంచినీటి సరఫరా సమస్య నెలకొంది. సమస్యను గుర్తించిన యనమల కోటమ్మ సమస్య పరిష్కారం కోసం చర్యలు చేపట్టింది యనమల ప్రసాద్ పాల్ సహకారంతో కాలిపోయిన మోటార్ను నూతనంగా వైండింగ్ కట్టించి మోటార్ ఏర్పాటు చేసి మంచినీటి సమస్యను పునరుద్ధచడం జరిగింది. ప్రతి గ్రామపంచాయతీలో ప్రధానమైనది తాగునీరు సరఫరా అందించడం, తర్వాత పారిశుధ్య పనులు, ఇతర పనులు అందుకనే యుద్ధ ప్రాతిపదికన మంచి మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు

## చిత్తూరు పార్లమెంటు ప్రజలకు ఈద్-ఎ-మిలాద్-అన్-నబీ పర్వదిన శుభాకాంక్షలు

**చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు .**



మనం న్యూస్ ప్రతినిధి, చిత్తూరు, సెప్టెంబర్–16: చిత్తూరు పార్లమెంటు ముస్లిం, మైనారిటీ సోదరులకు ఈద్–ఎ–మిలాద్–అన్–నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు .ఈద్–ఎ–మిలాద్–ఉన్–నబీ, మౌలిద్ లేదా ఈద్–ఎ–మిలాద్ అని కూడా పిలుస్తారని ఆయన అన్నారు. ఇది మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని గుర్తుచేసే ముఖ్యమైన ఇస్లామిక్ రోజు అని పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా ముస్లిం మైనారిటీ సోదరులు.., ప్రవక్త బోధనలను జీవితాన్ని ప్రతిబింబించే రోజుగా పరిగణిస్తారన్నారు. ఇది ప్రవక్త పుట్టుక, కరుణ, దయ, న్యాయం, బోధలను సూచిస్తుందని ఆయన తెలిపారు. సూత్రాల ప్రకారం జీవించడానికి వారి నిబద్ధతను పునరుద్ధరించడానికి వీలు కల్పిస్తుందని చిత్తూరు ఎంపి ప్రసాద రావు ఈద్–ఎ–మిలాద్–ఉన్–నబీ, పర్వదిన ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే మరోసారి చిత్తూరు పార్లమెంట్ ముస్లిం మైనారిటీ సోదరులకు ఈద్–ఎ–మిలాద్–ఉన్–నబీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిఎస్ఎన్ఎల్ సేవలతో స్తంభించిన రాకపోకలు

**నత్త నడకగా సాగుతున్న రోడ్డు పనులు**



చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 16 మనం న్యూస్: మంగళంపేట మీదుగా భాకారపేట కు వచ్చే చిత్తూరు డిపో బస్సు రాకపోకలు బిఎస్ఎన్ఎల్ నత్త నడక పనులతో ఆగిపోయాయి. గత రెండు నెలలుగా సాగుతున్న రోడ్డు పనులలో దారికి గుంతల మట్టి అడ్డంగా ఉండడం వల్ల వాహనాల రాకపోకలు ఆగిపోతున్నాయి. జేసీబీ లతో పని చేస్తున్న,గ్రామాలల్లో శాంతినగర్ కు సమీపంగా ఉన్న కొన్ని చోట్లల్లో తాగునీటి పైపులు విరిపోయేలా చేస్తున్నారు. తద్వార తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. చిత్తూరు డిపో బస్సు రాకపోకలు ఆగిపోవడంతో గ్రామాలలో ఉన్న చిరు వ్యాపారులు నానా అవస్థలు పడుతున్నారు. విద్యార్థులకు సౌకర్యంగా ఉన్న చిత్తూరు డిపో బస్సు భాకారపేట కు రావడం ఆగిపోవడంతో మద్య గ్రామాలల్లో ఉన్న పాఠశాలలకు వెళ్లడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కన తవ్విన గుంతల మట్టిని రోడ్డుకు అడ్డంగా పోయడంవల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు,రోడ్డు దారి పై అవగాహన లేని క్రొత్త వాహనదారులు పలుచోట్ల ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా లేకపోలేదు. బిఎస్ఎన్ఎల్ సేవలతో పలు ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతుండడం గమనార్హం.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



చౌడేపల్లి సెప్టెంబర్ 16 మనం న్యూస్: మండలంలోని పలు ప్రాంతాల్లో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు దుర్గ సముద్రం పంచాయతీ దాదేపల్లిలో ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు గ్రామంలో ర్యాలీగా వచ్చి మసీదులు దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఊరంతా స్వీట్లు పంచిపెట్టుకున్నారు అదేవిధంగా మండలంలోని కోటూరు బూటకపల్లి ఖాన్ సాబ్ మిట్ట లద్దిగాం తదితర ప్రాంతాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## అభిషేక ప్రియుడికి విశేష పూజలు



చౌడేపల్లి సెప్టెంబర్ 16 మనం న్యూస్: స్థానిక మృత్యుంజయశ్వర స్వామి ఆలయంలో అభిషేక ప్రియుడు పరమశివుడికి విశేష పూజలు నిర్వహించారు సోమవారం ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు కుమారస్వామి మహేష్ స్వాముల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు అర్చనలు అలంకరణ చేశారు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారికి ముడుపులు చెల్లించి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు నిర్వాహకులు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు

## జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడికి ఘన సన్మానం..



గుడిపాల మనం న్యూస్ మండలంలోని సి బందపల్లి గ్రామంలో సోమవారం వివాహ రిసెప్షన్ వేడుకలలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరైన సిఆర్ రాజన్ ను స్థానిక టిడిపి నేతలు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలందరూ ఐక్యతగా మెలగాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలు పాల్గొన్నారు

## మానవతా సేవలు శభాష్

**శ్రీ సదానందగిరి స్వామి మహారాజ్**

**త్రినేత్ర పిరమిడ్ దివ్య ధ్యాన దేవాలయం సందర్శన**



తిరుపతి సెప్టెంబర్ 16బీ 109 సంవత్సరముల వయస్సు గల హిమాలయ యోగులు శ్రీ సంత్ సదానందగిరి మహారాజ్ సోమవారం త్రినేత్ర పిరమిడ్ దివ్య ధ్యాన దేవాలయం ద్వితీయ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా స్థానిక మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి గుండ్రాజు సుకుమార్ రాజు, విద్యా సంబంధిత కార్యవర్గ సభ్యులు రిటైర్ హెడ్మాస్టర్ పి వేణుగోపాల్ లు ఆయనను కలిసి ఆశీర్వాదం పొంది మానవతా సేవలను వివరించారు. సదానంద స్వామి మహారాజ్ మాట్లాడుతూ మానవతా సేవలు అభినందనీయమని ఆధ్యాత్మిక చింతనతో కూడిన ధ్యాన సంబంధిత అంశాలను కూడా వివరించాలని సూచించారు. ఆధునిక ప్రపంచంలో నేటి ఆహారపు అలవాట్లు వలన వయోపరిమితి దిన దినానికి దిగజారిపోతోందని ప్రతి మానవుని ఆయుష్షు ఆవిరైపోతోందని బాధ వ్యక్తం చేశారు. ప్రకృతి అందించే సహజ సిద్ధమైన అంశాలతో కూడిన అలవాట్లను అలవరచుకోవడం వలన ఆయుష్షు మెరుగుపడుతుందని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 123 మానవతా శాఖలు ఉండడం వాటి ద్వారా సామాన్యులకు సేవలు అందించడం హర్షనీయమన్నారు. పుత్తూరు పట్టణంలో మానవతా శాఖ ఏర్పాట్లకు స్థానిక త్రినేత్ర పిరమిడ్ దివ్య ధ్యాన దేవాలయం నిర్వాహకులు సంపూర్ణ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు కేశవులు రాజు, కంచి రఘురాం, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి సెప్టెంబర్ 16 మనం న్యూస్ : కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలో త్వరలో ప్రారంభించనున్న అన్నా క్యాంటీన్ లో ఏర్పాట్లను సోమవారం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు. అన్నా క్యాంటీన్లో పలు వసతులు, అన్నా క్యాంటీన్ కి వచ్చే వారి సౌకర్యార్థం మెరుగైన ఏర్పాట్లు పరిశీలించారు. కనిగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, తమ్మనేని వెంకట్ రెడ్డి, కోటా సురేష్, ఏనుగు శీను తదితర టిడిపి శ్రేణులు ఉగ్ర నరసింహారెడ్డి వెంట ఉన్నారు.

## డిపార్ట్ మెంట్ ఆఫ్ లెప్రసీ వారు కార్యక్రమాలు



తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి విద్యార్థులు తిరుపతి జిల్లా డిపార్ట్ మెంట్ ఆఫ్ లెప్రసీ వారు నిర్వహించిన 5K run Marathon కార్యక్రమంలో HIV/AIDS నియంత్రణ మరియు నివారణపై యువతలో అవగాహన పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డిపార్ట్మెంట్ ఆఫ్ లెప్రసీ వారు తెలియజేశారు.

ఈ అవగాహన కార్యక్రమంలో స్విమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి %దీూ 2అం ఎముతీ% చదువుతున్న జి. రజిని మరియు తనూజ విద్యార్థినులు పాల్గొని ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ గారు తెలియజేశారు. ఈ సందర్భంగా 16.09.2024వ తేది స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ గారు రజిని మరియు తనూజలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫీ ప్రిన్సిపల్ ప్రొ? డా? కె. మాధవి గారు, అసోసియేట్ ప్రొ? విశ్వనాథరెడ్డిగారు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవంలో ఉట్లు కార్యక్రమం.

**ఉరకలేస్తూ ఉత్సాహంగా యువకులు**





చంద్రగిరి సెప్టెంబర్ 16 మనం న్యూస్ : వినాయక చవితి ఉత్సవాలలో పదవరోజు అన్నదానం నిర్వహించారు. సోమవారం చంద్రగిరిలోని స్థానిక కొత్తపేట మసీద్ కూడలిలోని ప్రజలు వినాయక చవితి నుంచి భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజలు నిర్వహించారు. ఉదయం వినాయకునికి నైవేద్యం సమర్పించి అనంతరం మధ్యాహ్నం కొత్తపేట బజార్ వీధికి చెందిన శ్రావణ్ కుమార్ పరమేశ్వరి దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ క్రమంలో శ్రీ బాల గణేష్ యూత్ మరియు యువకులు ఉరకలేస్తూ ఉత్సాహంగా ఉట్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్వర్, చోటి, సమీర్, సాయి ఆరిఫ్ సమీర్ నితిన్, రాకేష్, ఠాగూర్ లోకేష్, ఏనుగుల హేమినిధి, రాఘవ, పండు, అభి, హరి, జ్యోతి, ఈశ్వరి, ఓము పాల్గొన్నారు.

### మిలాద్-ఉన్-నబి సందర్భంగా అన్నదానము కార్యక్రమంలో పాల్గొని

# అన్నదానము చేసిన తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష

మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా మిలాద్ ఉన్న నబి పర్వదినమున సోమవారం కృష్ణాపురంఠాణ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ముఖ్య అతిథిగా తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, గౌరవ అతిథులుగా మత పెద్దలు మసీదు ముత్తువల్లిలో, రాజకీయ నాయకులు, మత గురువులు తిరుపతి ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త సర్వ మానవులకు శాంతి జరగాలని వారు చెప్పిన విధంగా నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం సయ్యద్ షఫీ,అహ్మద్ ఖాదరి, ప్రభుత్వ ఖాజీ ఆధ్వర్యంలో జరిగినది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎం.జె.సి.చైర్మన్ కె.ఎస్.ముత్తుజా, సీనియర్ వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు షేక్ చాంద్ బాషా, షేక్ కపూర్, సయ్యద్ హుజీర్,మాలిక్, షేక్ సలీం, షేక్ మౌలా,28 వార్డ్ కార్పొరేటర్ పొన్నాల చంద్ర, వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు సాకం ప్రభాకర్, తిరుపతి ముస్లిం సోదరులు,సోదరీమణులు, తిరుపతి శాఖ శిశు బృందం పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే ఉగ్ర సారధ్యంలో కంటి ఆపరేషన్లకు తరలిన వృద్ధులు

కనిగిరి సెప్టెంబర్ 16 మనం న్యూస్ : కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో ఈనెల 14వ తేదీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జననీ చారిటబుల్ ట్రస్ట్ , శంకర కంటి ఆసుపత్రి, మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 106 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 84 మంది వృద్ధులు కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిలో 73 మంది వృద్ధులు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఏర్పాటుచేసిన రెండు ప్రత్యేక వాహనాల్లో సోమవారం పెదకాకాని శంకర కంటి ఆసుపత్రికి తరలి వెళ్లారు. ఆపరేషన్లకి వెళ్ళినవారు ఆపరేషన్ అనంతరం బుధవారం తిరిగి రానున్నారు.





# రైతును కరుణించని వరుణుడు

**ఆత్మహత్యలే శరణ్యం అంటున్న రైతులు, పెట్టుబడి సాయం అందక లబోదిబో అంటున్న రైతాంగం**

**త్రాగునీరు సాగునీరు లేక విలవిలలాడుతున్న ప్రజలు**

**కరువు సాయం అందేనా... అని ఎదురు చూపు**

**రైతాంగాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని.... సర్పంచ్ జయచంద్ర డిమాండ్**

ఐరాల సెప్టెంబర్ 16 మనం న్యూస్. ఐరాల మండలంలో వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న ప్రజలు...ఒకవైపు కరువు విలియతాండం చేస్తుంది, అటు ప్రభుత్వ సాయం అందక ఎటుతోచని దీన స్థితిలో రైతాంగం అగమ్యగోచారం ఉంది,35 యర్లంపల్లె గ్రామ పంచాయతీలో సుమారు 450 ఎకరాలు పైన సజ్జ, వేరు శనగ, వరి వంటి పంటలు తీవ్రంగా ఎండిపోవడం వలన రైతులు తమ ఆవేదనను చెప్పుకోలేక తల్లడిల్లుతున్నారు తల్లడిల్లుతున్నారు,

రైతులు మాట్లాడుతూ ఐరాల మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి ప్రభుత్వం వెంటనే రైతులకు ఆర్థిక సాయం అందెలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది, గత ప్రభుత్వంలో పెట్టుబడి సాయం క్రింద రైతుకు జూన్ మాసంలో అందించేదని ఈ కూటమి



ప్రభుత్వం రైతును అన్ని విధాలా ఆదుకోవాలని గ్రామ రైతులు డిమాండ్ చేశారు.

# కాణిపాకంలో వైభవంగా గణనాధుడి బ్రహ్మోత్సవాలు

**వసంతోత్సవం, త్రిశూల స్నానంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్**

కాణిపాకం సెప్టెంబర్ 16 మనం న్యూస్.కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. పదోవ రోజు వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం యాగశాలలో సిద్ది, బుద్ది సమేత వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేసిన ఆలయ అర్చకులు పూర్ణాహుతి మరియు వసంతోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ పాల్గొని స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకుని ఆశీస్సులు అందుకున్నారు. వసంతోత్సవం సందర్భంగా ఒకరికి ఒకరు రంగులు పూసుకుని స్వామి వారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. తరువాత ఆలయం నందు పుష్కరిణిలో వేద



పండితుల మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా త్రిశూల స్నానం నిర్వహించారు. కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ గారు, మరియు దేవస్థానం ఈవో గురు



ప్రసాద్, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### పూర్ణాహుతితో ఘనంగా

# ముగిసిన శ్రీ గోవిందరాజస్వామివారి పవిత్రోత్సవాలు







తిరుపతి(టీటీడి),16సెప్టెంబర్,మనం న్యూస్: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్సవాలు సోమవారం పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో భాగంగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, పలురకాల పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు ఉత్సవమూర్తులను ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగిశాయి.

ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో మునిక్రిష్ణారెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రత్యేక ఉత్సవాలు



కాణిపాకం సెప్టెంబర్ 16 మనం న్యూస్: ధ్వజ అవరోహణంతో నేటితో ముగిసిన కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు 21 రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత ప్రధానమైనది ధ్వజ అవరోహణం కార్యక్రమం తో నవరాత్రి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం రేపటి నుంచి జరగనున్న ప్రత్యేక ఉత్సవాలు

## వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం లో వేద సదస్సు



కాణిపాకం సెప్టెంబర్ 16 మనం న్యూస్. శ్రీ స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా ఈరోజు నవరాత్రి బ్రహ్మోత్సవాలు చివరి రోజు సందర్భంగా ఆలయంలోని కళ్యాణ వేదిక నందు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల నుండి విచ్చేసిన 40 మంది వేదపండితులతో వేదసభ (వేద సదస్సు) నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ గారు, మరియు దేవస్థానం ఈ.వో గురుప్రసాద్ గారు, తిరుపతి దేవదాయ శాఖ ఆర్ జె సి %చీఎూ% మూర్తి గారు, తదితరులు పాల్గొన్నారు

# ఎంఎస్ సుబ్బలక్ష్మి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పుష్పమాలాలంకరణ చేసి ఘనంగా నివాళులర్పించిన నగర మేయర్ డాక్టర్ శిరీష.

ప్రముఖ సంగీత విద్వాంసురాలు ఎంఎస్ సుబ్బలక్ష్మి 108వ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, శ్రీ వెంకటేశ్వర సంగీత కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు.

తిరుమల తిరుపతి దేవస్థానం మరియు శ్రీ ఎస్వీ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా ముద్దుబాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ సంగీత సరస్వతి ఎంఎస్ సుబ్బలక్ష్మి జయంతి వేడుకలు జరుపుకోవడం మన అదృష్టమని తెలియజేశారు. ఆమె గానంతో చేసిన సుప్రభాతంతో మేలుకొలుపుతుందని తెలిపారు. శ్రీనివాస సేతు (వారిది) నిర్మాణ దశలోవిగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించడం. నిర్మాణ పనులు పూర్తి కావడంతో తిరిగి యధాస్థానంలో ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్యకళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సుబ్బలక్ష్మి గారి గానం చేసినటువంటి కొన్ని కీర్తనలు పాడి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష తో పాటు సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా ముద్దుబాల, ఆప్కాన్స్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# విచ్చలవిడి శృంగారం -ఎయిడ్స్‌కు సోపానం

**సుఖ వ్యాధుల పట్ల విస్తృత అవగాహనలు**



చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 16 మనం న్యూస్: విచ్చలవిడి శృంగారం ఎయిడ్స్ కు సోపానమని కోర్ సంస్థ ప్రతినిధి తులసి అన్నారు. సోమవారం ఎర్రవారిపాలెం మండలం, ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్ నందు ప్రిన్సిపాల్ బి.టి శ్రీదేవి ఆధ్వర్యంలో, కోర్ సంస్థ ప్రతినిధి తులసి మీకు తెలుసా అనే కార్యక్రమంలో భాగంగా సుఖ వ్యాధుల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ విద్యార్థులు కౌమార దశ నుంచే సుఖ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. క్షణ కాల అవేశానికి గురైన ఎంతోమంది యువతి యువకులు ఎయిడ్స్ వ్యాధి బారిన పడి తమ జీవితాలను అర్ధాంతరంగా పోగొట్టుకుంటున్నారని ఆందోళనను వ్యక్తం చేశారు. ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని,ఈ వ్యాధి అంటించుకునే వ్యాధని ఛలోక్తిని విసిరారు.ఈ వ్యాధి వచ్చిన అపరిచిత వ్యక్తులతో శృంగారం చేసినా, వారి రక్తాన్ని మార్పిడి చేసినా, వారికి వాడిన సిరంజ్ లను వేరొకరికి వాడినా ఎయిడ్స్ వ్యాధి వస్తుందన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కండోమ్ లను వాడాలని సూచించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ శుభ్రం లేని యోని,మల ద్వారం, నోటి ద్వారా జరిపే లైంగిక సంపర్కాలతో ఫంగల్ ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో హెపటైటిస్ బి, హెచ్.ఎస్.వి, హెచ్. పి వి, వంటి సుఖ వ్యాధులు వస్తాయన్నారు. వ్యక్తిగత శుభ్రతను పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉంటారని ఆమె సూచించారు. వార్డెన్ శోభ మాట్లాడుతూ సమాజ హితం కోసం కోర్ సంస్థ చేస్తున్న సేవలు అమోఘమన్నారు.

# విజయవాడ వరద బాధితులకు వస్త్రాలు

**అభయ హస్త గోవింద సేవ మండలి**

తిరుపతి సెప్టెంబర్ 16 మనం న్యూస్ : విజయవాడలోని వరద బాధితులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి హేమాంబరం దుప్పట్లు టీ షర్టు పలు రకాల వస్త్రాలను అభయ హస్త గోవింద సేవ మండలి వారికి అందజేశారు . స్థానిక లీలా మహొత్సవము వద్దనున్న అభయ హస్త గోవింద సేవ మండలి కార్యాలయానికి విజయవాడలోని వరద బాధితులకు అని దుప్పట్లు టీ షర్టు రకాల వస్త్రాలను అభ్యాస గోవింద సేవా మండలి అధ్యక్షులు చంద్రమౌళి పతాంజలి యోగ గురువు ప్రభాకర్ గురువు బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం మిత్ర బృందం మరియు గోవింద సేవా మండలి సత్సంగం సభ్యుల టిడిపి నాయకులు హేమాంబరం వస్త్రాల బ్యాగులను అందజేశారు . అలాగే మరి కొంతమంది బియ్యపు బస్తాలను సేవ మండల వారికి అందజేశారు . ఈ సందర్భంగా వస్త్రధాత ఏకాంబరం ను అభయ హస్త గోవింద సేవ మండలి బృందం దృశ్యాలు వాళ్ళు కప్పి ఘనంగా సన్మానించి భగవద్గీత పుస్తకాన్ని బహుకరించారు . ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ , కొండా రామారావు , చంద్రబాబు , తదితరులు పాల్గొన్నారు .









# శ్రీవారి భక్తులతో భక్తి భావంతో మెలగండి

**టీటీడీ రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు**

తిరుమల,సెప్టెంబర్ 16,మనం న్యూస్: తిరుమల శ్రీవారి దర్శనార్థం వస్తున్న శ్రీవారి భక్తులతో తిరుమలలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు అందరూ వారితో భక్తభావంతో మెలగాలని తిరుమల పంచాయతీ రెవెన్యూ విభాగం అధికారి భాస్కర నారాయణ చౌదరి మరియు విజిలెన్స్ విభాగంలో మూడవ సెక్టార్ కు చెందిన ఏవీఎస్ఓ గిరిధర్ తిరుమల స్థానిక వ్యాపారస్తులకు సూచించారు. తిరుమలలోని స్థానిక వ్యాపారస్తులుతో షాపింగ్ కాంప్లెక్స్ సముదాయంలో సమావేశం ఏర్పాటు చేసి అక్టోబర్ నెలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమవుతాయని బ్రహ్మోత్సవాల సమయంలో శ్రీవారు భక్తులు శ్రీవారి దర్శనార్థం అత్యధికంగా విచ్చేస్తారని అటువంటి సమయంలో తిరుమల స్థానిక వ్యాపారస్తులందరూ శ్రీవారి భక్తులకు మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని దుకాణాలలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని. శ్రీవారి దర్శనార్థం వచ్చిన భక్తులు ఏదైనా సామగ్రి మరిచి వెళ్లిపోయిన సందర్భంలో వారి సామాగ్రిని వారికి తిరిగి అందించాలని ఎవరైనా అనధికార వ్యక్తులు తిరుమలలో మీకు తారాసపడితే వారి గురించి పోలీసు వారికి గాని విజిలెన్స్ వారికి గాని తక్షణమే సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల పంచాయతీ రెవిన్యూ విభాగం అధికారులు మరియు టీటీడీ విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

# నియామకం ఒకచోట... విధి నిర్వహణ మరో చోట..!

(మొదటి పేజీ తరువాయి)

కొంతమంది హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు ఇప్పటికీ సన్నిహితంగా మెలుగుతూ ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సహకారం అందిస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగా ఉన్నాయి. కొన్ని ఠాణాల పరిధిలో అధికారులను భయభ్రాంతులకు గురిచేసి గుప్పిట్లో ఉంచుకునేందుకు ఈ విభాగాల్లో పనిచేస్తున్న కొంతమంది హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు వీళ్ళ అనుచరులతో నేరాలు చేయిస్తూ పురోగతి లేకుండా మాఫీ చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఎక్కువ శాతం హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు తరాలు తిన్నా తరగని అక్రమ సంపాదనను కూడబెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. ఈవిభాగాలలో విధులు నిర్వహిస్తున్న వారిపై అనుమానంతో పోలీస్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని ప్రత్యేక విభాగానికి సూచిస్తే విచారణకు వచ్చిన ప్రత్యేక విభాగం అధికారులను వివిధ రకాల ప్రలోభాలతో మభ్యపెట్టి ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు అందించేలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇప్పటికీ ఈ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అనేకమంది హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు అధికారులు ఎవరైనా సరే యూనిఫామ్ వేసుకోరనే ఆరోపణలు ఉన్నాయి. తిరుపతి జిల్లాలో నూతన పోలీస్ బాస్ గా బాధ్యతలు చేపట్టిన అధికారి అవినీతికి పాల్పడే సిబ్బంది పట్ల వ్యవహరిస్తున్న పనితీరుకు ప్రజలు జేజేలు పలుకుతున్నారు. ఇదే తరహాలో జిల్లా పోలీసు బాస్ ప్రత్యేక దృష్టి సారించి నేర, అంతర్గత భద్రత విభాగాల పేరిట విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హోంగార్డుల వ్యవహార శైలిపై ప్రత్యేక నిఘా ఉంచి పోలీస్ శాఖను అక్రమార్కులకు తాకట్టు పెట్టి అక్రమ సంపాదనకు పాల్పడుతున్న వారిపై శాఖపరమైన విచారణ చేపట్టి ఏళ్ల తరబడి యూనిఫామ్ వేసుకోకుండా ఒకే ఠాణాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అక్రమాస్తులపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుని అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్టు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# రేషన్ బియ్యం సరఫరాలో అంతా గోల్ మాల్

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో రేషన్ దుకాణాలతో సంబంధం లేకుండా వాహనాల ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేసే ప్రక్రియలో ఈ గోల్ మాల్ వ్యవహారం భారీగా జరిగిందనే విమర్శలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రేషన్ దుకాణాల డీలర్లతో అధికారుల కుమ్మక్కై ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యంలో భారీ అవకతవకలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ప్రభుత్వం ఉన్నతాధికారులు రేషన్ దుకాణాలపై తనిఖీలు చేపట్టాలని సూచనలు చేసినప్పుడు కింది స్థాయి అధికారులు నామమాత్రపు తనిఖీలు చేపట్టి తప్పుడు నివేదికలతో ఉన్నతాధికారులను మభ్యపెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. తద్వారా రేషన్ బియ్యం సరఫరా వ్యవహారాల్లో పౌరసరఫరాల శాఖ అధికారులు అక్రమ సంపాదనతో పబ్బం గడుపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజలకు నాణ్యమైన బియ్యం సరఫరాలో అధికారుల పరోక్ష సహకారంతో నాణ్యత రహితమైన బియ్యాన్ని దుకాణాలకు సరఫరా చేసి ప్రజలకు పంపిణీ చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇకనైనా జిల్లా సరఫరాల శాఖ ఉన్నతాధికారులు స్పందించి నాయుడుపేట పౌర సరఫరాల శాఖ నిల్వ కేంద్రంపై ప్రత్యేక దృష్టి సారించి బియ్యం సరఫరా విషయంలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి అవకతవకలకు పాల్పడే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజలకు నాణ్యమైన బియ్యం అందేలా చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# 108 అంబులెన్స్ లో ప్రక్షాళన జరిగేనా...?

(మొదటి పేజీ తరువాయి)

నియామకం చేపడితే ఉద్యోగుల తొలగింపు ప్రక్రియలో ఇబ్బందులు ఏర్పడతాయనే ఆలోచనలతో కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ పెద్దలను తప్పుదోవ పట్టించారనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడు 108 అంబులెన్స్ ల పర్యవేక్షణ ఒక్కో సంస్థలకు కట్టబెట్టడుతున్నట్లు సమాచారం. 108 అంబులెన్సుల పర్యవేక్షణ తీసుకున్న సంస్థలకు కొంతమంది వ్యక్తులు నాయకత్వం పేరిట తొత్తులుగా మారి సహచర సిబ్బంది సంక్షేమం గాలికి వదిలేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఎక్కువ శాతం కొంతమంది వ్యక్తులు నాయకత్వం పేరిట అక్రమ సంపాదనకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. తద్వారా సిబ్బంది సంక్షేమం పేరిట కొంతమంది వ్యక్తులు ఇటు ప్రభుత్వాన్ని, అటు పర్యవేక్షణ సంస్థలపై బెదిరింపులకు పాల్పడుతూ పూటగడుపుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఎవరైనా సరే సిబ్బంది సంక్షేమానికి మొదటిగా ప్రాధాన్యతిస్తూ అనంతరం అక్రమ సంపాదనకు పాల్పడడం ఆనవాయితీ అనే ప్రచారం ఉంది. కానీ అందుకు విరుద్ధంగా 108 అంబులెన్స్ విభాగంలో కొంతమంది వ్యక్తులు సిబ్బంది సంక్షేమాన్ని పక్కనపెట్టి అక్రమ సంపాదనకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. 108 అంబులెన్స్ విభాగంలో ఎవరైనా ఉద్యోగంలో చేరాలంటే సంస్థ కంటే ముందుగా కొంతమంది వ్యక్తులకు మామూళ్ళు ఇచ్చుకుని ఉద్యోగంలో చేరుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదే తరహాలో ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాల నుంచి 108 అంబులెన్సులో కొంతమంది వ్యక్తులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సిబ్బంది సంక్షేమం పేరిట అక్రమ సంపాదనే ధ్యేయంగా విధులకు డుమ్మకొడుతూ ఇటు సంస్థల ద్వారా అటు ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాల ద్వారా వచ్చే అక్రమ సంపాదనతో పబ్బం గడుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో కొంతమంది వ్యక్తులు ఆగడాలకు కొంతమంది సిబ్బంది వేధింపులకు గురికాబడ్డారనే ప్రచారం జోరుగా జరుగుతుంది. ప్రభుత్వం మారినా 108 సిబ్బంది సంక్షేమం మారలేదనే ప్రచారం జరుగుతుంది. ఇకనైనా కూటమి ప్రభుత్వం 108 అంబులెన్స్ విభాగంపై ప్రత్యేక దృష్టి సారించి నాయకత్వం పేరిట సిబ్బందిని వేధిస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్న వ్యక్తులపై ప్రత్యేక విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నివాళులర్పించిన కార్యక్రమం

**నియోజకవర్గ ఇంఛార్జి పి ఎస్ మునిరత్నం**



కుప్పం సెప్టెంబర్ 16 మనం న్యూస్ధ( కుప్పం మున్సిపాలిటీ సంబంధించి 4వ వార్డు లో మాజీ పంచాయతీ పార్టి ప్రెసిడెంట్ శేషప్ప వారి అమ్మగారు పార్వతమ్మ మరియు గుండ్లపల్లి చెందిన తెలుగుదేశం సీనియర్ కార్యకర్త వెంకటప్ప గారి మనవడు శేఖర్ దురదృష్టం బావిలో పడి మరణించడం జరిగింది వీరి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి బాధ్యత కుటుంబాలను ఆదుకుంటామని నియోజకవర్గ ఇంచార్జి హామీ ఇచ్చారూ వారి పార్థివ దేహానికి నివాళులర్పించి సంతాపం తెలియజేసినారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి పీఎస్ మునిరత్నం మరియు క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర శేఖర్ , ప్రతాప్ , మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గోనుగూరు శ్రీనివాసులుకు నివాళులు అర్పించిన కార్యక్రమం

**నియోజకవర్గ ఇంచార్జి పి ఎస్ ముని రత్నం**





కుప్పం సెప్టెంబర్ 16 మనం న్యూస్: కుప్పం మండలం గోనుగురూ పంచాయతీ సంబంధించి మాజీ ఎంపీపీ చౌడప్ప గారి అన్న శ్రీనివాసులు గారి మరణం బాధాకరం వారి పార్థివ దేహానికి నివాళులర్పించి సంతాపం తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి పీఎస్ మునిరత్నం , మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు.

# బావిలో పడి వ్యక్తి మృతి



మనం న్యూస్ సదుం సెప్టెంబర్ 16: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం సదుం పంచాయతీ పరిధిలోని బట్టువారిపల్లి సమీపంలోని ఆరన్నగారి బావిలో శవం ఉన్నట్లు పశువుల కాపరులు పోలీస్ లకు సమాచారం ఇవ్వడంతో సదుం %ంఱ% షేక్ షేవలి తన సిబందితో వెళ్లి చూడగా బావిలో గుర్తు తెలియని వ్యక్తి 55 మృతి చెందినట్లు %ంఱ% విలేకరులకు తెలిపారు %జతీశీ% మహబూబ్ బాషా పిర్యాదుతో కేసు నమోదు చేసి దరియాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు మృతుని వంటి పై ఎలాంటి గాయాలు లేవని గుర్తించినట్లు సమాచారం ఏది ఏమైనప్పటికి మృతుని వివరాలు, మృతికి గల కారణాలు తెలియాల్సి వుంది

# 45వేలు విలువ చేసే ఆమ్లి పెయిర్ వితరణ



తవణంపల్లి సెప్టెంబరు 16 మనం న్యూస్ ఎగువతడకరపంచాయతీలోజయననగరం గ్రామంలో శ్రీకృష్ణ దేవాలయంకు కొండ రాజు కాలువ పంచాయతీ చెందిన వడ్డీ పల్లె గ్రామ నివాసి మాజీ టిడిపి మండలవైస్ ఎంపీపీ భాస్కర్ నాయుడు 45వేల రూపాయలు విలువచేసి ఆమ్లి ప్లేయర్ ను శ్రీకృష్ణ దేవాలయం కు ఆయన దాతృత్వతొ. నళ చేశారు ఆ గ్రామస్తులు ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు

# స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి సన్నిధిలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఇవి వేణుగోపాల్



కాణిపాకం సెప్టెంబర్ 16 మనం న్యూస్. శ్రీ స్వామివారిని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీ %జుఎ% వేణుగోపాల్ గారు, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, కాణిపాకం ఎస్సై, ఐరాల రెవిన్యూ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బండి మీద కుంభ బకాసురుని వద



తవణంపల్లి సెప్టెంబరు 16 మనం న్యూస్ తవణంపల్లి మండల కేంద్రం తవణంపల్లి ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో 119వ భారత మహా యజ్ఞం సెప్టెంబర్ 8వ తేదీ నుండి 30వ తేదీ వరకుజరుగుమహాభారతంలో భాగంగా సోమవారం బండిమీద కుంభం బకాసురుడు వద హరికథశ్రీ కాలక్షేపం జరిగింది సోమవారం బక్క సూర బండి మీద కుంభం బక్కాసురుని వద ఈ సందర్భంగగాన కోకిల నాట్య మయూరి నవరస గాన ప్రవీణురాలు పి స్వర్ణలత వారిచే మరియు రాత్రి వీధి నాటకం ముత్తు మారి నాటకం కాణిపాకం వారిచే టి రంగన్ సత్యమూర్తి కే వినాయక ఎమని నవీన్ సాయి ఆధ్వర్యంలో ద్రౌపది కళ్యాణం నాటకం జరుగుతుందని ఆలయ ధర్మకర్త గుడి మునస్వామి9 శెట్టి యువజన సంఘ తెలియజేశారు ఈ కార్యక్రమంలో తవణంపల్లి ప్రజలు ఝ గ్రామస్తులు పాల్గొన్నారు

# నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కప్ ను విజయవంతం చేయండి

**20, 21 తేదీల్లోవాలీబాల్ టోర్నమెంట్ పోటీలు**




నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈనెల 20, 21 తేదీల్లో నెల్లూరు ఎ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నమెంట్ (నెల్లూరు రూరల్ ఎం.ఎల్.ఏ. కప్ ) గా నిర్వహిస్తున్నట్లు వాలీబాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పూడి ఆనంద్ తెలిపారు. నెల్లూరు ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందులో రాష్ట్రం నలుమూలల నుంచి టాప్-8 టీమ్స్ పాల్గొంటున్నాయన్నారు. మొదటి బహుమతి రూ 40 వేలు, రెండవ బహుమతి రూ 30 వేలు మూడవ బహుమతి రూ.20 వేలు ,నాల్గవ బహుమతి రూ.10 వే లు అలాగే ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు, విజేతలకు ట్రోఫీలు అందజేయబడుతాయన్నారు. ఈ టోర్నమెంట్ ప్రక్రియ లీగ్ కమ్ నాక్ అవుట్ పద్ధతిలో జరుగుతుందని జిల్లాలోని వాలీబాల్ క్రీడాకారులు క్రీడా సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జలదంకి సుధాకర్, వడ్ల మూడి రమేష్ చౌదరి, కాకుపల్లి శివ, నేషనల్ రిఫరీ జయకర్, వాలీ బాల్ కోచ్ సోనిత్, ఉదయ్ కుమార్, విజయ్, మల్లి, మహేష్, సీనియర్ వాలీబాల్ ప్లేయర్ వంశీ, వర్షిత్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# తమను ప్రభుత్వ స్టాఫ్ నర్సులుగా గుర్తించండి

**ఎమ్మెల్యేకి విన్నవించుకున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు**





కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 16:: గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిపై స్టాఫ్ నర్సులుగా ఉద్యోగాలు చేస్తున్నామని, తమను పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి వారి కార్యాలయంలో కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు సోమవారం వినతి పత్రం అందజేశారు. కావలి ప్రభుత్వ వైద్యశాల లో గత 15 సంవత్సరాలుగా స్టాఫ్ నర్సులుగా కాంట్రాక్టు పద్దతిలో పని చేస్తున్నామని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా చేయాలని కోరుతూ స్టాఫ్ నర్సులు కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సందర్భంగా వారు ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ మీ న్యాయబద్ధమైన సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని వారికి హామీ ఇచ్చారు. సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన స్టాఫ్ నర్సులు రాధిక, స్వాతి, రాజ్యలక్ష్మి, ఆశ, దివ్య తేజ, మమత, ఎస్ మమత, కళ్యాణి, నూర్జహాన్, స్వర్ణలత, ఇంద్రజ, విజయ తదితరులు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా పర్మినెంట్ స్టాఫ్ నర్సులు పలువురు పాల్గొన్నారు.

# కావలిలో ఘనంగా మిలాద్ ఉల్ నబీ వేడుక ర్యాలీ





**భారీగా ర్యాలిని చేపట్టిన ముస్లిం పెద్దలు**

**పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి**

కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 16:: కావలిలో మిలాద్ ఉల్ నబీ వేడుక ర్యాలీ కార్యక్రమాన్ని ముస్లిం పెద్దలు కావలి పట్టణంలో ఘనంగా సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీలో పాదయాత్ర చేశారు. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా కావలి పట్టణంలో మిలాద్ ఉల్ నబీ వేడుక సందర్భంగా జెండా చెట్టు వద్ద నుంచి ముస్లిం సోదరులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ ఐకాన్ సెంటర్ వరకు ముస్లిం సోదరులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాతృత్వం, క్రమశిక్షణ, శాంతి, సోదర భావాలతో మనుగడ సాగించడం దైవత్వంతో సమానమని పేర్కొన్నారు. దివ్య ఖురాన్ బోధనలతో మానవాళిని ప్రభావితం చేసి సమాజాన్ని హింస, ద్వేషాల నుంచి విముక్తి చేసి, శాంతివైపు నడిపిన మహోన్నత వ్యక్తి మహమ్మద్ ప్రవక్త అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులందరికీ "మిలాద్ - ఉన్ - నబీ" శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన చూపిన శాంతి, ఐక్యత, మానవతా మార్గాల నుంచి స్ఫూర్తిని పొందుదాం అని పిలుపునిచ్చారు. పేదలకు, నిస్సహాయు కులకు అండగా నిలుద్దామన ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి తెలియజేశారు. ఈ ర్యాలీలో ముస్లిం పెద్దలు, ప్రజలు, ఎన్డీఏ కూటమి నేతలు పాల్గొన్నారు.



## ఘనంగా కలుగోలమ్మ పేట వినాయకుని నిమజ్జన కార్యక్రమం

కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 16: కావలి కలుగోల శాంభవి దేవి ఆలయంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల వినాయకుడి విగ్రహ నిమజ్జన కార్యక్రమం చివరి రోజు వైభవంగా సోమవారం చేపట్టారు. రాష్ట్ర టిడిపి నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా చివర రోజుగా సోమవారం సాయంత్రం ఉట్టు కొట్టుట కార్యక్రమం జరిగింది. అనంతరం కలగోళ సాంభవి దేవి ఆలయం నుండి గ్రామోత్సవముగా బయలుదేరి ముసునూరు మందాటి చెరువులో వినాయకుడు నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# అక్రమ లేఔట్ లపై మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్



కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 16:కావలి మున్సిపాలిటీ లో అక్రమ లేఔట్ లపై మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ కొన్ని అంశాలను లను తెలియజేశారు. మున్సిపాలిటీ కార్యాలయంలోని తన ఛాంబర్ లో విలేకరుల సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో ఆర్టిఐ యాక్ట్ ద్వారా కొందరు సమాచారం అడిగి అక్రమ లేఔట్ లపై తీసుకున్న అంశాలను బట్టి మీడియాలో రక రకాలుగా ప్రచురించడం, తాము తెలియజేయడం జరిగిందన్నారు. అయితే గతంలో పూర్తి సమాచారం అందలేదని ప్రస్తుతం పూర్తి సమాచారం అందినది అని కమిషనర్ తెలియజేశారు. కనుక ప్రస్తుతం అధికారుల నుండి సేకరించిన సమాచారాన్ని బట్టి తెలియజేస్తున్నట్లు తెలిపారు. కావలి మున్సిపాలిటీ పరిధిలో అధికారికంగా ఐదు అప్రూవల్ లేఔట్లను కనుగొన్నామని, అధికారుల నుంచి సమాచారం ఉన్నట్లు తెలిపారు. ఈ ఐదు లేఔట్లలో కాలువలు, గుంటలు, ఆయా రకాల ప్రభుత్వ పోరంబోకు స్థలాలు ఉన్నట్లు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు, సర్వే డిపార్ట్మెంట్ వారు సేకరించిన అంశాలను బట్టి 120 ఎకరాలు గుర్తించామని తెలిపారు. అందులో 70 ఎకరాలలో కాలువలు, కుంటలు, ఆయా రకాల ప్రభుత్వ స్థలాలు రూపంలో ఉందన్నారు. దాదాపు నెల రోజులుగా ఈ ప్రోగ్రాం చేపట్టి అధికారుల నుంచి సమాచారం సేకరించామన్నారు. ఇంకా 50 ఎకరాలు మార్కింగ్ చేసి చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 70 ఎకరాల్లో మాత్రం డిక్లరేషన్ చేశామని తెలిపారు. ఈ 70 ఎకరాల్లో అక్రమంగా ప్రభుత్వానికి చెందిన కాలువలు కుంటలు తదితర అంశాలను యధావిధిగా పాత లే అవుట్ ప్రకారం ఎలా ఉందో అలాగే చేసి చూపడం జరిగిందన్నారు. న్యాడ పరిధిలోని నాలుగు లేఔట్లు అప్రూవల్ అయినట్లు మిగిలిన వాటిలో అక్రమంగా వేసిన లేఔట్ లుగా గుర్తించామన్నారు. ఈ వ్యవహారాన్ని పర్యవేక్షించుటకు రాష్ట్రస్థాయి కమిటీ సభ్యులుగా ముగ్గురు అధికారులను వేసి ఉన్నారని, వారు సమాచారం సేకరించి అందజేశారన్నారు. ఇంకా మరి కొంత సమాచారం రావాల్సి ఉందని తెలియజేశారు.

# ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

**మాజీ మంత్రి కాకాణి**



మనుబోలు, మనం న్యూస్ మనుబోలు మండల కేంద్రంలోని బీసీ కాలనీలో వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో ప్రమాదవశాత్తు బాణసంచా పేలి ప్రమాదానికి గురైన ప్రదేశంతో పాటు, ప్రమాద బారినపడిన వారిని పరామర్శించి, ప్రమాద వివరాలను సోమవారం మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కాకాణి మాట్లాడుతూ వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో ప్రమాదవశాత్తు బాణసంచా పేలి 5 ఇల్లు దెబ్బతిన్నాయి అని అన్నారు. ప్రమాదంలో ఒకరు మృతి చెందడం హృదయవిదారకమైన సంఘటన అని అన్నారు. పేదలు నివసించే బీసీ కాలనీలో ఈ ప్రమాదం కారణంగా ప్రమాద బాధితులు సర్వం కోల్పోయారు అని కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని, ప్రతిపక్షంలో ఉన్నా, ప్రమాద సంఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి వారికి సహాయం అందేలా కృషి చేస్తాను అని అన్నారు. అధికారులు, పోలీసు యంత్రాంగం ఇటు వంటి ప్రమాదాలు తిరిగి పునరావృతం కాకుండా, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే అధికా రులతో మాట్లాడి, మెరుగైన సేవలు అందించాలని కోరడం జరిగిందని తెలిపారు. నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఉదారంగా ఆదుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## మంత్రి నారాయణ ను కలిసిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



మంత్రి దృష్టికి విలీన గ్రామాల సమస్యలు: నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్) రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సోమవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ విలీన గ్రామాలకు సంబంధించి అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులకు సంబంధించి ఆయన ప్రధానంగా ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. విలీన గ్రామాలకు సంబంధించి మొత్తం ఎనిమిది డివిజన్ లు ఉన్నాయని ఆ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, బీ.సీ. భవన్, క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి నిధులను అభ్యర్థించారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

## శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం.

**ఎస్ఐ నాగరాజు**



పెళ్ళకూరు, సెప్టెంబర్ 16, మనంన్యూస్: మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కె నాగరాజు అన్నారు. సోమవారం తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడారు. పెళ్లకూరు మండలం నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మండలంలో ఉన్న గ్రామాలపై అవగాహన పెంచుకుంటున్నామన్నారు. మండలంలో ఉన్న ప్రజల సహకారంతో శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేస్తామన్నారు. గ్రామాలలో ఆకతాయిలు ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలో ప్రజలు చైతన్యవంతులుగా తయారై అసాంఘిక కార్యకలాపాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పట్టణాలకు దీటుగా గ్రామాల్లోని యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని ఈ అలవాటులో సాంఘిక కార్యకలాపాలకు యువత పాల్పడుతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. అలాంటి వారిని గుర్తించి వారికి అవగాహన కల్పించి మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు ఎవరైనా చేస్తుంటే ప్రజలు ముందస్తు సమాచారం అందించాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్వర్ణముఖి నది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరి సమన్వయంతో మండలంలో శాంతిభద్రతల కాపాడే దిశగా పనిచేస్తామని ఆయన తెలిపారు.

## డ్రాగన్ ఫ్రూట్ సాగు విధానాన్ని పరిశీలించిన రాష్ట్ర హార్టికల్చర్ డైరెక్టర్



నెల్లూరు, మనం న్యూస్: డ్రాగన్ ఫ్రూట్, ప్యాషన్ ఫ్రూట్ సాగు విధానాన్ని రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు పరిశీలించారు. ఆదివారం ఉదయం నెల్లూరు రూరల్ మండలం చింతా రెడ్డి పాలెం గ్రామంలో వి ధనుంజయ రెడ్డి కి చెందిన రైతు పొలంలో వినూత్నంగా సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, ప్యాషన్ ఫ్రూట్ పంటను ఆయన పరిశీలించారు. ఈ క్షేత్రంలో 9.23 ఎకరాల విస్తీర్ణంలో సేంద్రియ విధానంలో ఈ పంటను సాగు చేస్తూ ఎటువంటి మధ్యవర్తులు లేకుండా సొంత అవుట్లెట్ ద్వారా విక్రయించి రైతు లాభాన్ని పొందడం పట్ల రైతును డైరెక్టర్ శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సాగు విధానం ప్రయోగాత్మకంగా భిన్నమైన రీతిలో అనగా ఒక ఎకరా విస్తీర్ణంలో 7500 మొక్కలను నాటి కలుపు నివారణ ప్రత్యేకించి ట్రాక్టర్ తో సేద్యం చేయుటకు వీలుగా వరుసుకు వరుసకు మధ్య దూరం 11 అడుగులు ఉంచినట్లు రైతు చెప్పారు. ఎక్కడా సాగు చేయని విధంగా రాష్ట్రంలో తొలిసారిగా టు టైర్ సిస్టం అవలంభించడం ద్వారా రెట్టింపు ఫల సాయం పొందుతున్నట్లు రైతు వివరించారు. అలాగే రాష్ట్రంలోనే తొలిసారిగా ప్యాషన్ ఫ్రూట్ వాణిజ్య సరళ రీతిలో సాగు చేపట్టినట్లు ఆయన చెప్పారు. డ్రాగన్ మరియు ప్యాషన్ ఫ్రూట్ ను డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేస్తుండగా, ఉద్యాన శాఖ ద్వారా పంట సాగుకు ఎంఐ డిహెచ్ ద్వారా డ్రిప్ ఏపీఎంఐపీ ద్వారా రాయితీ కల్పించినట్లు రైతు చెప్పారు. ఈ వినూత్న పద్ధతిని సామాన్య, చిన్న తరహా రైతులకు అందించాలని ఈ సందర్భంగా డైరెక్టర్ కే శ్రీనివాసులు రైతును కోరగా, తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. డైరెక్టర్ వెంట ఏపీఎంఐపీ పిడి శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం వి సుబ్బారెడ్డి, ఏ డి హెచ్ శ్రీకాంత్ రెడ్డి, దీపిక, హెచ్ ఓ ఆనంద్ తదితరులు ఉన్నారు.

## కావలి నూతన డిఎస్పిగా శ్రీధర్



కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 16: కావలి డిఎస్పీ వెంకటరమణ బదిలీ చేయబడ్డారు. ఆయన స్థానంలో నూతన డీఎస్పీగా శ్రీధర్ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది. డి.ఎస్.పి వెంకటరమణను బదిలీ చేస్తూ డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయవలసిందిగా ఆదేశాలు అందినట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా సాధారణ బదిలీల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు, కావలి డిఎస్పి వెంకటరమణ రాష్ట్ర డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయవలసిందిగా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా కావలి డిఎస్పీగా శ్రీధర్ నూతన బాధ్యతలు మంగళవారం లేదా బుధవారం విధుల్లో చేరవచ్చని కావలి డిఎస్పీ కార్యాలయం సిబ్బంది నుండి సమాచారం తెలిసింది.

## గాయ పడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



మనుబోలు, మనం న్యూస్ : మనుబోలు పంచాయతీ బీసీ కాలనీలో వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా టపాసులు పేలిన ఘటనా స్థలాన్ని సోమవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. గాయపడిన పలువురిని పరామర్శించడంతో పాటు ప్రమాదం జరిగిన తీరుపై ప్రత్యక్ష సాక్షులతో సోమిరెడ్డి మాట్లాడారు. దేవుడి ఉత్సవం సందర్భంగా ప్రమాదం చోటుచేసుకుని బాలాయపల్లి మండలానికి చెందిన యవకుడు ప్రాణాలు కోల్పోవడంపై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.తీవ్రంగా గాయపడి వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని సోమిరెడ్డి అన్నారు .ప్రాణాలు కోల్పోయిన యువకుడి కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు గాయపడిన వారికి అండగా నిలిచే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఎన్నికల ప్రచార సమయంలో తాను కూడా టపాసుల కారణంగా గాయపడ్డానని చంద్రమోహన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.టపాసుల విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని..వీలైనంత వరకు పెద్ద క్రాకర్స్ ను దూరం పెట్టాలని ఆయన అన్నారు.